## రిటైర్డ్ ఉద్యోగులను విస్మరించొద్దు

**బొబ్బిలి-నవభూమి :** గత ప్రభుత్వ తీరును సాహసోపే తంగా వ్యతిరేకించిన విషయాన్ని ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు విస్మరించ వద్దని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పీఎస్ఎస్ఎన్‌పీ శాస్త్రి కోరారు. సోమవా రం స్థానిక వెలమవారి ఫంక్షన్ హాలులో ఆ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొత్స సత్యనారాయణ అధ్యక్షతన జిల్లా స్థాయి సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా శాస్త్రి మాట్లాడుతూ తమ సమస్యల సాధన కోసం వయస్సు రీత్యా రోడ్డెక్కి ఆందోళ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నామని, ఆ కారణంగా తమను నిర్లక్ష్యం చేయడం భావ్యం కాదన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు రౌతు రామ్మూర్తి మాట్లాడుతూ పీఆర్సీ, డీఆర్, అడిషనల్ క్వాంటమ్ పెన్షన్, హెల్త్‌కార్డుల సేవలు తమకు అత్యవసరమన్నారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి లచ్చుపతుల జగన్నాథం, జిల్లా జనరల్ సెక్రటరీ రెడ్డి కృష్ణమూర్తి, మన్యం జిల్లా అధ్యక్షుడు డీజీ ప్రసాదరావు, చుక్క శ్రీరామ్మూర్తి, బెవర రమణ, కృష్ణమ్మ, వెంకటరావు, చింతల చిన్నమ్మతల్లి, చప్ప తిరుపతినాయుడు, శివున్నాయుడు, గేదెల చంద్రినాయుడు పాల్గొన్నారు. ఆర్డీవోకు వినతిప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో తహసీల్దార్‌లకు



వినతిపత్రాలు అంద జేస్తున్నామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పీఎస్ఎస్ఎన్‌పీ శాస్త్రి తెలిపా రు. ఇందులోని భాగంగా స్థానిక ఆర్డీవో జేవీఎస్ఎస్ రామ్మోహనరావుకు ఆయన తమ సంఘ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆర్డీవో స్పందిస్తూ ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వారికి హామీ ఇచ్చారు.

## 34వ అంతర్జాతీయ జిల్లాల కబడ్డీ పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లాల టీం 3వ స్థానం



**బాపట్ల - నవభూమి** :పులివెందులలో 34వ అంతర్జాతీయ జిల్లాల కబడ్డీ పోటీలలో ఈనెల 14,15,16 తేదీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లాల టీం మూడవ స్థానం సాధించారు ఈ సందర్భంగా బాపట్ల మున్సిపల్ హై స్కూల్ ప్రాంగణంలో వారిని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు అభినందించారు.

## తెదేపా సభ్యత్వ ఐడి కార్డుల పంపిణీ



**బాపట్ల - నవభూమి :** బాపట్ల పట్టణంలో 32వ వార్డు హయర్ నగర్‌లో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఆదేశాల మేరకు తెలుగు యువత బాపట్ల పార్లమెంట్ కార్యదర్శి అడే వంశీ అధ్వర్యంలో సోమవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ ఐడి కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడే మరియమ్మ,బేతాళ మహాలక్ష్మి,కందుల రాజు,గొల్ల సిల్వాల్ పాల్గొన్నారు.

## అక్షయ హెల్పింగ్ హాండ్స్ చలివేంద్రాన్ని ప్రారంభించిన వేగేశన నరేంద్ర వర్మ




**బాపట్ల - నవభూమి** :బాపట్ల పట్టణం గడియార స్తంభం వద్ద లిజనసేన పార్టీ నాయకులు కామిశెట్టి సాయిబాబు గారి ఆధ్వర్యంలో అక్షయ హెల్పింగ్ హాండ్స్ చలివేంద్రాన్ని ప్రారంభించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మందపాటి ఆంథ్రేయ, కుట్టు బోయిన రమేష్, సబినేని కిషోర్, ఆడే వంశి , షాలెం జనసేన పార్టీ నాయకులు పసుపులేటి మహేష్ , వినోద్ , కోకి నరేష్ , ఒంగోలు రాఘవేంద్ర , డిగేలా అజయ్ , షేక్ బాజీ ,తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 10 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు







**బాపట్ల - నవభూమి :** జిల్లా వ్యాప్తంగా సోమవారం 10వ తరగతి పరీక్షాలు ప్రారంబమైయ్యాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న 10వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ అధికారులు సోమవారం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరగడానికి పరీక్షా కేంద్రాలలోకి ప్రవేశించే వారిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపడం జరుగుతుంది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, విధులు నిర్వహించే ఇన్విజిలేటర్లు, సహాయ సిబ్బందిని మినహా ఎవ్వరిని పరీక్షా కేంద్రాలలోకి అనుమతించడంలేదు. వారి గుర్తింపు కార్డు,హాల్ టికెట్‌లను పరిశీలించిన తరువాతే అనుమతించడం జరుగుతుంది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ కేంద్రాల సమీపంలో ఎవరూ గుంపులుగా గుమికూడకుండా చర్యలు తీసుకుంటున్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో పరీక్ష ముగిసేంతవరకు జిరాక్స్/ప్రింటింగ్/ఇంటర్నెట్ సెంటర్లు మూసివేసే విధంగా నిర్వాహుకులకు ఆదేశాలు జారీ చెయ్యడం జరిగింది. కేంద్రాల వద్ద పోలీస్ అధికారులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించిస్తున్నారు. పరీక్ష ముగిసాక ప్రశ్నపత్రాల తరలింపు,సమాధాన పత్రాలు డిపాజిట్ చెయ్యడానికి పటిష్ట ఎస్కార్ట్ ఏర్పాటు చేశారు. పరీక్షలు సజావుగా,సాఫీగా జరగడానికి జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి జిల్లా పోలీస్ శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగింది.

## గ్రామ సచివాలయాల ద్వారా సర్వేలను వేగవంతం చేయాలి

**బాపట్ల - నవభూమి :** గ్రామ సచివాలయాల ద్వారా నిర్వహించే సర్వేలను వేగవంతం చేయాలని ఎంపీడీఓలను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నుండి అన్ని మండల ఎంపీడీఓలతో వీక్షణ సమావేశం నిర్వహించారు.గ్రామ సచివాలయాల ద్వారా నిర్వహించే పలు సర్వేలపై ఎంపీడీఓలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.సర్వేలను పూర్తిస్థాయిలో పారదర్శకంగా,అంకితభావంతో పూర్తిచేసే విధంగా సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు.సర్వేలను 100శాతం త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు.అంగన్ వాడి సిబ్బంది,ఏఎన్ఎంల సమన్వయంతో ఆరు సంవత్సరంలోపు ఉన్న పిల్లలకు ఆధార్ నమోదు చేయించాలన్నారు. సచివాలయ సిబ్బంది సెక్రటరీలతో సమన్వయంతో పని చేసే విధంగా చూడాలన్నారు.జనన ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో ఉన్నా కూడా ఆధార్ చేయించకపోవడం గల కారణాలపై ఆయన ఆరా తీశారు.వెనువెంటనే ఆధార్ నమోదుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓలను ఆయన ఆదేశించారు.పాఠశాలల తనిఖీల సర్వేలో ఎక్కువ మండలాలు తనిఖీ చేయుటలో వెనుకబడి ఉన్నాయని,ఆ సర్వేను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో ఐవిఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై ఎంపిడిఓలకు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు.పింఛన్ పంపిణీలో ఐవీఆర్ఎస్ ద్వారా ఒక వెయ్యి 125 మంది లబ్ధిదారుల నుండి ప్రతికూలంగా ప్రజాభిప్రాయం వచ్చిందన్నారు.ఈ ఫిర్యాదులను మండలాల వారీగా విభజించడం జరిగిందన్నారు.ఈ ఫిర్యాదులపై పర్యవేక్షణకు మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించ డమైనదని ఆయన తెలిపారు.అధికారులు ఇచ్చే నివేదికలను ఎంపీడీఓలు ఈనెల 20వ తేదీలోపు అందజేయాలన్నారు.వాటి ఆధారంగా సిబ్బందికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు.పింఛన్ పంపిణీలో సిబ్బంది అవినీతికి పాల్పడ్డారని తెలిసిన ఎడల వారిపై నిబంధన మేరకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.మండలాలలో సచివాలయ సిబ్బంది



బయో మెట్రిక్ ద్వారా హాజరు వేయడం లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు.సిబ్బంది అందరూ బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలన్నారు.హాజరు నమోదులో జిల్లా వెనుకబడి ఉందని ఆయన తెలిపారు.ఏప్రిల్ మాసము నుండి జీతభత్యాలు బయోమెట్రిక్ హాజరు ఆధారంగా చెల్లించబడతాయని ఆయన తెలిపారు.సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా ఉదయం,సాయంత్రం రెండు పూటలా బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలన్నారు.జిల్లాలో ఉన్నటువంటి విభిన్న ప్రతిభావంతులకు కావలసిన ఉపకరణాలపై సర్వే చేయాలని ఎంపీడీవో లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.సచివాలయ సిబ్బందిని ఇంటింటికి పంపి సర్వే చేయాలని తెలిపారు.ఈ సర్వేను సోమవారం మొదలుపెట్టి శుక్రవారం నాటికి పూర్తి చేసి నివేదిక అందజేయాలని తెలిపారు.ఆ నివేదికల ప్రకారంగా వారికి కావలసిన ఉపకరణాలు అందజేసి వారి ముఖంలో చిరునవ్వును చూడాలన్నారు.గ్రామ సచివాలయము,వార్డు సచివాలయం సిబ్బంది చేసే సర్వేలు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టిలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.సర్వే నివేదికలను రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.సిబ్బంది సర్వేలను పూర్తిస్థాయిలో చేయుటకు ఎంపిడిఓలు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి పద్మ,బాపట్ల డిఎల్‌డిఓ విజయలక్ష్మి, చీరాల డిఎల్‌డిఓ పద్మావతి,వీక్షణ సమావేశం ద్వారా అన్ని మండలాల ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

### దెందులూరు సహకార సంఘం బ్యాంక్ కార్యాలయంలో

## మినుములు,పెసలు కొనుగోలు కేంద్రం ప్రారంభం

- సొసైటీ ఆవరణలో మినుములు పెసలు ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ప్రారంభం
- దెందులూరు శాసనసభ్యులు చింతమనేని
- రైతులకు మద్దతు ధరతో ప్రభుత్వమే పెసలు మినుములు కొనుగోలు చేస్తుంది
- రాష్ట్రంలోని తొలి అపరాల కొనుగోలు కేంద్రం ప్రారంభం





**దెందులూరు మార్చి 18 నవభూమి :**పెసలు. మినుములు అపరాల కొనుగోలులో దళారులు ప్రమేయం లేకుండా ప్రభుత్వమే ఏపీ మార్కెట్ ఫెడ్ మరియు నాఫెడ్ ఆధ్వర్యంలో కనీసం మద్దతు ధరను అందించి రైతులు వద్ద నుండి ప్రభుత్వమే పెసలు .మినుములను కొనుగోలు చేస్తుందని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ ముఖ్య కేంద్రమైన దెందులూరు సహకార సంఘం బ్యాంకు కార్యాలయ ఆవరణలో ప్రభుత్వ ఏర్పాటు చేసిన పెసలు మినుములు కొనుగోలు కేంద్రాన్ని దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్. నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్. ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్. గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ. ఎంపీటీసీ పెనుబోయిన శేషారత్నం. తాసిల్దార్ సుమతి లతో కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఫైర్ బ్రాండ్ దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ దెందులూరు కోపరేటివ్ బ్యాంకు లో పెసలు, మినుములు కొనుగోలు కేంద్రం దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారి చేతుల మీదుగా ప్రారంభించారు . ఈ సందర్భంగా శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోనే మన దెందులూరు నియోజకవర్గం లో ఈ సంవత్సరం తొలి అపరాల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు రైతులు వద్ద ఉన్న పెసలు మినుములు ఎన్ని ఉన్న చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెసలు పెసలు క్వింటా రూ 8682 . మినుములు క్వింటా రూ 7400 రూపాయలతో రైతుల వద్ద నుండి నేరుగా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు తమ పెసరలను మినుములను అమ్ముకునేటప్పుడు మట్టి రెండు శాతం కల్తీ గింజలు మూడు శాతం దెబ్బతిన్న గింజలు మూడు శాతం రంగు మారిన గింజలు నాలుగు శాతం ముడత తాయారు కాని గింజలు మూడు శాతం పురుగు పట్టిన గింజలు నాలుగు శాతం తేమ శాతం 12 శాతం వరకు ఉండవచ్చని రైతులు దళారుల దగ్గరికి వెళ్ళకుండా పెసలు మినుముల కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి షేక్ భాషా వ్యవసాయ శాఖ ఏడి దెందులూరు మండల వ్యవసాయ శాఖ అధికారి దామ వెంకటేశ్వర్లు. మార్కెఫెడ అధికారి గుప్తా. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత సంపంగి వేణుగోపాల తిలక్ . దళిత సంఘం నాయకులు దాసే శ్రీను. బీసీ సంఘం నేత కొలుసు నాని.సానిగూడెం మాజీ సర్పంచ్ యలమర్తి శీను బాబు. టిడిపి నాయకులు కస్తుర్తి రామకృష్ణ. మాజీ సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు కొడాలి వాసు. రైతు సంఘం నాయకులు పర్వతనేని రంగారావు దెందులూరు మండలంలోని కూటమి నాయకులు కార్యకర్తలు. రైతులు పాల్గొన్నారు

## వైసిపి నాయకుడు రూ.3 కోట్లు విలువచేసే భూమి కబ్జా

- రీసర్వేలో అధికారులకు ముడుపులిచ్చి రికార్డులో భార్య పేరు ఎంట్రీ
- డబ్బులు ఇస్తే ఎంతటి రికార్డైనా మాయం చేస్తాం
- భార్య నుంచి కుమారుని పేరు మీదుగా అక్రమ రిజిస్ట్రేషన్
- రీసర్వే అధికారుల పై చర్యలు తీసుకోవాలి

**పెద్దకడబూరు మార్చి 18 (నవభూమి) :**పెద్దకడుబూరు మండల కేంద్రంలో వై.సి.పి నాయకుడు జగతప్ప గారి ముక్కరన్న అక్రమంగా రీసర్వే అధికారులకు ముడుపులిచ్చి ఫారం-33ఏ,ఫారం-42.ఫారం-54 లో ముక్కరన్న భార్య జె.రుతమ్మ పేరును చేర్చి పట్టాదారు పాసు పుస్తకము పొంది వెంటనే తన కూమారుడు జగతప్ప గారి హనుమన్న పేరు మీదుగా అక్రమ దానమిచ్చినట్లు దాన సెటిల్మెంట్ రిజిస్ట్రేషన్ చేయించినారు.ఈ సంధర్భంగా భాదితులు గంగులపాడు గ్రామానికి చెందిన కురువ కృష్ణ, కురువ సోము,పింజరీ మోదిన్ పీరా లు తహశీల్దార్ కార్యలయం ఎదుట అవేదన వ్యక్తం చేసారు ఈ సంద ర్భంగా కురువ కృష్ణ,కురువ సోము,పింజరీ మోదిన్ పీరా మాట్లాడుతూ.మాకు పెద్దకడబూరు గ్రామ రెవిన్యూ పాలిమేర పరధిలోనే సర్వేనెంబర్ 165 నందు 2-66(య. సెంట్లు) సర్వే నెంబర్ 164 / %రూ%5 నందు 1-41 య.సెంట్లు మొత్తం 3-07 సెంట్లు మా తాతలైన గంగులపాడు పెద్దలింగప్ప,ఈశ్వరప్ప పేర్ల మీద వ్యవసాయ భూమి కాలేదు సదరు భూమి మాకు మా పెద్దల వలన సంక్రమించబడి వంశపార్యం పరంగా సాగుబడి చేసుకొనుచున్నాము.అప్పటి 60సంఎరాలు నుండి ఇప్పటి వరకు భూమి సైతం మా స్వాధీన అనుభవ సాగుబడిలో ఉంది రెవిన్యూ రికార్డులైన ఫసలీ నెంబర్ 1405,1410,1411.1421 నుండి ఫసలీ నెంబర్ 1431 వరకు మా తాతలైన గంగులపాడు పెద్దలింగప్ప, ఈశ్వరప్ప పేర్లు అనుభవ హక్కుదారుల నమోదు కాబడినాయి అయితే గత ప్రభుత్వం చెప్పట్టిన జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక భూముల రీసర్వే కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన జగతప్ప గారి ముక్కరన్న అనేవ్యక్తి తన రాజకీయ పలుకుబడితో రీసర్వే అధికారులకు ముడుపులిచ్చి వారిని మేనెజ్ చేసి వెబ్ ల్యాండ్ నందు మా తాతల పేర్లు తొలగించి అక్రమంగా వెబ్ల్యాండ్ ఆన్లైన్ నందు తన భార్య అయిన జి.రుతమ్మ భర్త పేరు జగతప్ప గారి ముక్కరన్న పేరును నమోదు చేయించి అడంగల్ 1బి మరియు రీసర్వే పాసుపుస్తకము పొంది.అంతటితో ఆగకుండా తన కుమారుడైన జగతప్ప గారి హనుమన్న తండ్రి ముక్కరన్న పేరు మీదుగా అక్రమంగా (తన భార్య తన కుమారునికి భూమిని దానమిచ్చినట్లుగా) దాన సెటిల్మెంట్ రిజిస్ట్రేషన్ చేయించినాడు.28.05.2024 తేదీ డాక్యుమెంట్ నెం.1899/2024




అధోని సబ్ రిజిష్టర్ ఆఫీస్ నందు ఈ విషయం మాకు మా తాతల పేర్లు తొలగించి.మాపేర్లు మీదుగా వెబ్ ల్యాండ్ నందు నమోదు చేసుకుందమని 2024 జూన్ నెలలో మండల తహశీల్దార్ కు అర్జీ పెట్టుకొనగా అసలు విషయం బయటపడింది (అక్రమంగా భూ రికార్డులు తారుమారు జరిగిన విషయం) వెబ్ ల్యాండ్ నందు జె.రుతమ్మ పేరు ఆన్లైన్ ఎక్కటం వెంటనే అక్రమ రిజిస్ట్రేషన్ జరిగిన విషయం తెలిసింది.దీంతో మా భూమి వివరములు ఎలాంటి హక్కుదార్లు కాని,అనుభవదార్లు కాని, వారసులు కాని అక్రమ భూకబ్జాదారుల పేర్లు వెబ్ ల్యాండ్ నందు నమోదు కావడంతో మాకు దిక్కుతోచని స్థితి నెలకొంది.తీవ్ర మనోవేదనకు లోనవుతున్నాం కావున తమరు బుక్ దయవుంచి అసలు ఏలాంటి హక్కుదార్లు కానీ,అనుభవదార్లు కాని,వారసులు కాని మా భూమికి సంబంధం లేని వ్యక్తుల పేర్లపై వి.ఆర్.ఓ.ఆర్.ఐ.తహశీల్దార్ లు కనీసం ఫీల్డ్ ఎంక్వర్ చేయకుండా రిసర్వే సమయంలో మాకు నోటీసులు ఇవ్వకుండా ఎలా వేరే వ్యక్తుల పేర్లు నమోదు చేస్తారో రీసర్వే అధికారుల పై చర్యలు తీసుకోవాలని అలాగే భూ కబ్జాకు పాల్పడిన అక్రమ వెబ్లాండ్ నందు తన భార్య పేరును ఎక్కించి మరియు అక్రమ రిజిస్ట్రేషన్ పాల్పడిన జగతప్ప గారి ముక్రన్న మరియు భార్య రుతమ్మ కుమారుడు జె. హనుమన్న అను భూకబ్జాదారులపై క్రిమినల్ చర్యలు తీసుకొనుటకు ఆదేశం అలాగే వీరు పేర్లు ఆన్లైన్ నందు తొలగించి వీరు చేసుకున్న అక్రమ రిజిస్ట్రేషన్ సైతం రద్దుపరిచి మాకు న్యాయం చేయాలని అసలైన భూహక్కుదారులు కోరారు.


## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్న దళిత వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్



**అమరావతి-నవభూమి** :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ సంబంధించి ఎస్సీ లోని అందరికీ జనాభా ప్రకారం వర్గీకరణ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ రంజన్ మిశ్రా కమిషన్ ఇచ్చిన రిపోర్టును ఆమోదించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి మండలి కి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ లోని అన్ని ఉప కులాలకు జనాభాను బట్టి అందరికీ మేలు జరిగేందుకు సమాన అవకాశాలు కల్పిస్తున్నందున దళిత వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ దళిత సేన తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాములి.

## వినికిడి లోపం కలిగిన పిల్లలకు పరికరాల పంపిణీ

### రెండు విడతల్లో 45 లక్షల విలువచేసే పరికరాలు అందజేత




**అనంతపురం మార్చి 18 నవభూమి** :రాష్ట్రీయ బాలల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గల జిల్లా త్వరిత చికిత్స కేంద్రం లో జిల్లా వైద్యాధికారి డా . ఈ .బి దేవి ,సూపరింటెండెంట్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వర రావు ఆధ్వర్యం లో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా .జి .నారాయణస్వామి దివ్యాంగ మాసోత్సవం పురస్కరించుకుని జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి విచ్చేసిన వినికిడి లోపం గల బాల బాలికలకు వారి తల్లిదండ్రులకు పుట్టుకతో వచ్చు లోపాలపై అవగాహన కల్పించి అనంతరం వినికిడి లోపం గల వంద మంది పిల్లలకు దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ , జిల్లా త్వరిత కేంద్రం వారి ఆధ్వర్యంలో సెకి-సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆర్థిక సహకారంతో వినికిడి యంత్రాలను అందించామని డా.నారాయణస్వామి పేర్కొన్నారు .ఈ ఏడాదిలో పుట్టుకతో వినికిడి లోపం గల 344 మంది పిల్లలను గుర్తించి మొదటి దశ గా (17-3-2025) 80 మంది పిల్లలకు రెండవ దశగా ఈ రోజునఅనగా 18-3-2025 వ తేదీన 70 మంది పిల్లలకు ఒకొక్కరికి 30000 విలువగల వినికిడి నివారణ యంత్రాలు ఉచితంగా అందించారు. మొత్తం ఈ రెండు రోజుల కార్యక్రమానికి మొత్తం 45 లక్షల రూపాయల విలువైన వినికిడి పరికరాలను దివ్యాంగ పిల్లలకు ఉచితంగా అందజేశారు.జిల్లా వైద్య శాఖ అధికారి మాట్లాడుతూ వినికిడి యంత్రాలను ఉచితంగా అందజేసిన దీనదయాళ్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఈ .ఎన్. టి డిపార్ట్మెంట్ నుండి డా. రాజేష్ ,చిన్నపిల్లల వైద్య నిపుణులు డా. శ్రీవిద్య , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్ నాయక్ ,మేనేజర్ రజిత , ఆడియోలజిస్ట్ గీత,దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ రవితేజ , ప్రోగ్రామింగ్ మేనేజర్ రాజు డిస్టిక్ కోఆర్డినేటర్ గోపిక సక్యం జిల్లా కన్వీనర్ పవన్ కుమార్ , డి ఈ ఐ సి సిబ్బంది పాల్గొన్నారు.


## ఏటి గట్ల నిర్మాణ బలోపేతానికి చర్యలు: కలెక్టర్ మహేష్ కుమార్




**అమలాపురం. మార్చి18( నవభూమి ప్రతినిధి)** అంబేద్కర్ కోనసీమ జిల్లా సెంట్రల్ డెల్టాలో భౌగోళిక పరిస్థితులు భూసారాలు స్థితిగతులు దృష్టిలో ఉంచుకొని రహదారులు నిర్మాణం ఏటి గట్లు బలోపేతానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం అమలాపురంలోని జిల్లా కలెక్టరేట్ వద్ద నివేద శాఖల ఇంజనీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు జిల్లాలోని కాలువలు ఏటిగట్లు డ్రైనేజీ రహదారుల అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై వారితో చర్చించారు ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వెంకటరమణ థియేటర్లో సినిమా ప్రదర్శన నిలిపివేత

**అమలాపురం. మార్చి18. నవభూమి.** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం వెంకటరమణ థియేటర్లో సినిమా ప్రదర్శన ను నిలిపివేశారు సినిమా టిక్కెట్లు అధిక ధరలకు విక్రయిస్తున్నారని వచ్చిన ఫిర్యాదులపై రెవెన్యూ అధికారులు స్పందించారు వెంకటరమణ థియేటర్లో ఆర్డిఓ మాధవి ఎమ్మార్వో అశోక్ మంగళవారం తనిఖీలు నిర్వహించారు 110 రూపాయలు టిక్కెట్లను 150కి విక్రయించినట్లు. గుర్తించి చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.



## అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం



**అంతర్వేది-నవభూమి** :డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంతర్వేది పుణ్యక్షేత్రంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలి పారు. అత్యంత ప్రసిద్ధి చెందిన ఆలయం, మా ఇంట ఇలవేల్పు లక్ష్మీనరసింహస్వామి, మా ఇంట దేవత చెంచులక్ష్మి అని తెలిపారు. వేల ఎకరాల భూములు ఉన్నా శిస్తులు సరిగా రాక ఆదాయమార్గాలు సరి చేయడానికి అధికారులు, అర్చకులతో సోమవారం ముఖ్య సమావేశం నిర్వహించారు. ప్రధానంగా స్వామివారి ఆలయ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని చర్చించారు. ఆలయానికి ఈశాన్య భాగంలో రూ.3.5 కోట్లతో కోనేరు నిర్మాణానికి అంచనా వేశామన్నారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆలయ పరిసరాల్లో మొక్కలు నాటి రహదారుల పరిశుభ్రతతో పాటు నూతన రహదారుల నిర్మాణం, ఉన్న రోడ్లును మెరుగుపరిచే విధానంలో మార్పులు చేయాలన్నారు. ఇప్పటికే 5,65 దేవాలయాలకు రూ.5వేలు ఇచ్చే విధానానికి ఎన్నికల హామీ ప్రకారం రూ.10వేలు అందించి ప్రతీ ఆలయంలోని ధూప దీప నైవేద్యాలకు కేటాయించామన్నారు. అదనంగా 150 దేవాలయాలను తీసుకున్నామని తెలిపారు. అలాగే అమలాపురం డివిజన్‌లో 74, రామచంద్రపురం 33, కొత్తపేట 62 మొత్తం 169 ఆలయాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలమేరకు రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని ఆలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌లు సిద్ధంచేసే విధంగా అధికారులను రిపోర్టు తయారుచేయమని ఆదేశించామన్నారు.

## అప్పినపల్లి ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం,వీడ్కోలు సమావేశం





**పెద్దపంజాణి నవభూమి మార్చి 14** :పెద్దపంజాణి మండల కేంద్ర పరిధిలోని అప్పినపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పదో తరగతి విద్యార్థులకు వార్షికోత్సవం మరియు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూజా కర్యకరం నిర్వహించినారు ప్రధానోపాధ్యాయులు నందకుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు కూటమి ప్రభుత్వం రాబోయే ఇంటర్మీడియట్ కోర్సు నందు ఏం బైపీసీ గ్రూపును ప్రవేశపెట్టినారు అదేవిధంగా ఇంజనీరింగ్ మరియు మెడిసిన్ కోర్సులను ఒకే గ్రూప్ ద్వారా అవకాశం కల్పించిందని తెలిపారు.ఈ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ మరియు మోమెంట్లు బహుకరించారు ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు పాఠశాల యాజమాన్యం కమిటీ సభ్యులు విద్యార్థి విద్యార్థినుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సందేశాలను విద్యార్థులకు తెలియజేశారు అనంతరం విద్యార్థులు దాదాపు 40 సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన ఉపాధ్యాయులను తల్లి తండ్రులను ప్రజలను ఎంతగానో అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందకుమార్. సి వి ఎస్ రెడ్డి. గోపి .శంకర్ సోమశేఖర్. హరికృష్ణ. ప్రసన్న లక్ష్మి .శ్రీదేవి .భాను .భారతి .ప్రసాద్ .ఉదయ్ కుమార్ విద్యారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులోని సభ్యులకు ఈకేవైసీ తప్పనిసరి: తాసిల్దార్. సిఎస్. అనిల్ కుమార్



**పెద్దపంజాణి నవభూమి మార్చి 18** :పెద్దపంజాణి:మండలంలోని రేషన్ కార్డులోని సభ్యులకు ఈ కేవైసీ చేయాలని ఉన్న తహసిల్దార్ సి.ఎస్.అనిల్ కుమార్ తెలిపారు.మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు లోని ప్రతి సభ్యునికి ఈ కేవైసీ చేయాలని డీలర్లకు సూచించారు.ఈ కేవైసీ చేయని సభ్యులకు ఉచిత బియ్యం అలాట్మెంట్ కాదని అందువల్ల ప్రతి ఒకరికి ఈనెల 24వ తేదీ లోపు ఈ కేవైసీ పూర్తి చేయాలని సూచించారు. ప్రతి డీలర్ విధిగా రోజువారి ఎండియుకు పంపిణీ చేసే నిత్యవసర వస్తువులను వారి స్టాక్ రిపోర్ట్ లో నమోదు చేసుకోవాలని తద్వారా స్టాక్ వ్యత్యాసాలు తెలుస్తాయని తెలిపారు. అలాగే ఆథరైజేషన్ కలిగిన డీలర్లు అందరూ ఆథరైజేషన్కు దరఖాస్తు చేసుకున్న వారు ఒక సెట్ జిరాక్స్ కాపీలను కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ప్రతి నెల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి బియ్యం అందించాలని అన్నారు.ఎం డి యు వాహనాలు లేనిచోట తప్పనిసరిగా వీఆర్ఏ లాగిన్ లో డీలర్ పంపిణీ చేయాలని తెలిపారు.డీలర్లు అందరూ కార్డుదారులకు ఈకేవైసీ పూర్తి చేసేందుకు కృషి చేయాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో శివకుమార్,మండలంలోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## చిన్న నీటి వనరుల గణనను పక్కడ్బందీగా చేయాలి

### తహశీల్దార్ గీతా ప్రియదర్శిని వెల్లడి

**పెద్దకడబూరు మార్చి 18 (నవభూమి)** :పెద్దకడబూరు మండల కేంద్రంలోనూ అలాగే ఆయా గ్రామాల్లోనూ చిన్న తరహా నీటి వనరుల వాడకంపై జరిగే 7వ గణనను పక్కడ్బందీగా నిర్వహించాలని తహశీల్దార్ గీతా ప్రియదర్శిని ఆదేశించారు.మంగళవారం మండల తహశీల్దార్ ఆఫీసులో వీఆర్వోలు,వీఆర్ఎలకు జాతీయ గణనపై శిక్షణ ప్రోగ్రామ్ నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ.మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న బోర్లు, బావులు,కుంటలు,చెరువులు,వంకలు,వాగుల ద్వారా సాగు చేసే విస్తీర్ణం వివరాలను మొబైల్ యాప్లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు సిబ్బంది తలార్లు తదితరులు పాల్గొన్నారు.



# వేసవికాలం జాగ్రత్తలు తీసుకోవాలి





**దెందులూరు మార్చి 18 నవభూమి** :వేసవి కాలమా! తస్మాత్ జాగ్రత్త ! గా ఉండాలని అజాగ్రత్తగా ఉంటే అధిక వేడి వలన ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని తీవ్రమైన వడదెబ్బ ప్రాణాపాయమని అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవింద రావు ప్రజలకు సూచించారు స్థానిక ఏలూరు పట్టణ ఆరోగ్య కేంద్రం సత్రంపాడు సందర్శించి స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తూ అధిక వేడి వలన మన శరీరంలో ఉండే నీరు చెమట రూపంలో బయటికి పోవడం వల్ల వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, తీవ్రమైన వడదెబ్బ వలన శరీర ఉష్ణోగ్రత ఉష్ణోగ్రత పెరగడం, తీవ్రమైన జ్వరం, డిహైడ్రేషన్ కు గురవడం, వాంతులు అవడం, ఆయాసపడి నిరసించుపో వడం, ఫిట్స్,మొదలు లక్షణాలు ఉంటాయని వడదెబ్బ నుండి రక్షించుకోవాలంటే 12 గంటల్లోపు పనులు ముగించుకోవడం, మరలా నాలుగు గంటల తర్వాత పనులు చేయడం, ఎక్కువగా ద్రవపదార్థాలైన కొబ్బరి బొండాలు, మజ్జిగ, ఓ ఆర్ ఎస్ ద్రావణము, మంచినీరుతీసుకోవడం, లేత రంగు కాటన్ దుస్తులు ధరించడం, తలకు తలపాగా టోపీ గొడుగు వాడడం ఎక్కువగా వడదెబ్బకు వయసులో పెద్దవారు, వ్యవసాయ కూలీలు,గర్భిణి స్త్రీలు,చిన్నపిల్లల, విద్యార్థులు,గురియ్యే అవకాశం ఉంది కాబట్టి వారు ప్రత్యేకమైన జాగ్రత్త తీసుకోవాలని సూచించారు, వడదెబ్బకు గురయ్యే వ్యక్తిని ప్రధమ చికిత్స అనంతరం ఆసుపత్రి తరలించాలని సూచించారు అనంతరం బోధ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ఫైలేరియా వ్యాధి ఆడ క్యూలెక్స్ దోమ కుట్టడం వలన మనకు సంక్రమిస్తుందని ఈ దోమ ఎక్కువగా మురికి నీరు నిలవ ప్రాంతాలలో పెరుగుతుందని కాబట్టి ప్రజలు పరిసర ల పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు అనంతరం 10 మంది ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు సత్రంపాడు పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దీప్తి చేతుల మీదుగా మార్బిటీ మేనేజ్మెంట్ కిట్స్( %వీవీఖ% )ఒక టబ్బు, ఒక టవలు, 1 మగ్గు, డెటాల్ సోప్ ఆయింట్మెంట్ అందజేశారు, ఏ విధంగా కాలు శుభ్రపరచుకోవాలో గోవిందరావు సోదాహర ణంగా చేసి చూపించారు ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాసరావు , ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు , సిబ్బంది పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# అంధుల జీవితాల్లో ఆశా కిరణం ఆర్డిటి సంస్థ

- అంధుల కోసం ప్రత్యేకమైన సాఫ్ట్వేర్
- దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆన్లైన్లో రాసిన అంధ విద్యార్థులు
- సొంతంగా పరీక్షలు రాస్తున్న చూపులేని విద్యార్థులు








**అనంతపురం బ్యూరో మార్చి 18 నవభూమి** :సర్వేంద్రియానం నయనం ప్రధానం అంటాం అందరూ. ఇంద్రియాలు అన్నింటిలో కళ్ళు చాలా ముఖ్యమైనవి. అవి లేకపోతే అంతా శూన్యం . చూపులేని విద్యార్థుల జీవితం ప్రశ్నార్థకం. చూపు లేకపోతే ప్రపంచాన్ని ఏమి చూడలేం. ముఖ్యంగా కళ్ళు లేని వారు ఒకరి సహాయం లేకపోతే ముందుకు సాగలేరు. అంధ విద్యార్థులు పరీక్షలు రాయాలన్న ఒకరి తోడు అవసరం. అటువంటి అవసరం లేకుండా చూపులేని విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లో ప్రత్యేక మైన సాఫ్ట్వేర్ తయారుచేసి వారు సొంతంగా పరీక్షలు రాసేందుకు ఆన్లైన్ సిస్టము ను తీసుకొచ్చి వారితో పరీక్షలు రాస్తూ వారి జీవితాల్లో వెలుగు నింపుతున్న సంస్థ ఆర్డిటి అని చెప్పవచ్చు. 2024 సంవత్సరం నుంచి అంధ విద్యార్థులకు పదో తరగతి పరీక్షను ల్యాప్ ట్యాప్ లో పరీక్షలు నిర్వహించడంతో వారు పరీక్షలు సులువుగా రాస్తూ 500 మార్కులకు 375 మార్కులు 350 మార్కులు సాధిస్తూ ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణులు అవుతున్నారు. అనంతపురం జిల్లాకు చెందిన ఆరు మంది విద్యార్థినీలు దివ్యశ్రీ, ఎం సీదాద్రి, చైత్రిక, యు నాగరత్నమ్మ, సౌమ్య, పావని పదవ తరగతి పరీక్షలు రాసి ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణులయ్యారు. ఇందులో పరీక్ష రాసిన అంధ విద్యార్థులు కొంతమంది కి పుట్టుకతో చూపు లేకపోగా మరికొంతమందికి అనారోగ్య కారణాలవల్ల చూపుపోయింది. వారిలో ఆత్మ స్థైరాన్ని, మనోధైర్యాన్ని నింపటానికి ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ఎంతగానో దోహదపడుతోంది. 45 రోజుల్లో వారికి కంప్యూటర్లో తెలుగు టైపింగ్, ఇంగ్లీషు టైపింగు నేర్పించి ల్యాప్ ట్యాప్ లో ఎలా పరీక్ష రాయాలి అని చూపించి వారికి ప్రతి ఏటా పరీక్షలు నిర్వహిస్తోంది. ఎన్ వి డి ఎస్ సాఫ్ట్వేర్ ను వినియోగించి ఆ విద్యార్థులు సులువుగా పరీక్షలు రాయడానికి ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ అవకాశం కల్పిస్తోంది. స్పెయిన్ దేశానికి చెందిన ల్యాప్ ట్యాప్ లను అందించి శిక్షణ ఇవ్వడానికి ప్రత్యేకంగా టీచర్లను ఏర్పాటుచేసి ఆ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. 2023 బి 2024 సంవత్సరంలో ఆరు మంది అంధ విద్యార్థినీలు పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి అందరి చేత శభాష్ అనిపించుకున్నారు. ముఖ్యంగా ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్నో సహాయ సహకారాలు అందిస్తోంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా అంధ విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ పరీక్షలు నిర్వహించడం వల్ల వారికి అండగా నిలవడం పట్ల ఆర్డిటి స్వచ్ఛంద సంస్థను పలువురు ప్రసంశిస్తున్నారు.

### ఆ పాఠశాలల్లో పనిచేసే కాంట్రాక్ట్ ఉద్యోగులను

# క్రమబద్ధీకరించే అవకాశాలు ఏమైనా ఉన్నాయా?

- పార్ట్ టైం ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇచ్చే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందా?
- ఎస్సీ సంక్షేమ పాఠశాలల్లో పని చేసే ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచే అవకాశం ఉందా?
- అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి




**అనంతపురం మార్చి 18 నవభూమి** :ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ గా పనిచేసే హిందీ ,ఫిజిక్స్ బోధించే ఉపాధ్యాయులకు ఎలాంటి ప్రమోషన్లు లేకపోవడం వల్ల తీవ్ర అన్యాయం జరుగుతోందని మిగతా వారికి ప్రమోషన్లు లభించి జూనియర్ లెక్చరర్లుగా, ప్రిన్సిపల్ గా మిగతా చోట్ల పనిచేస్తున్నారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. విజయవాడలోనిఅమరావతిలో మంగళవారం 13వ రోజు జరిగిన శాసనసభ సమావేశాల సందర్భంగా ప్రశ్నోత్తరాల సమయంలో సాంఘిక సంక్షేమ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలపై పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పలు అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సాంఘిక సంక్షేమ పాఠశాలలో పనిచేసే వారికి పదవీ విరమణ వయస్సు 60 ఏళ్ళు మాత్రమే ఉందని వీరికి ఏమైనా 62 ఏళ్ల వరకు ప్రభుత్వం పొడిగించే అవకాశం ఏమైనా ఉందా ?అని ప్రభుత్వాన్ని కోరారు. అంతే కాకుండా ఈ స్కూలులో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు ఏమైనా ఇచ్చే అవకాశం ఉందా అని మంత్రిని అడిగారు. గత ప్రభుత్వంలో జీవో 310, 311 ,312 ద్వారా వేతనాలు ఇస్తుండడం వల్ల ఇవి సక్రమంగా సకాలంలో వారికి జీతాలు అందడం లేదని చెప్పారు. వీటికి 010 పద్దు ద్వారా వేతనాలు ఇస్తే సకాలంలో వేతనాలు ఇస్తే వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. అదే విధంగా ఈ చిత్రంలో పాఠశాలలో సుమారు 779 మంది కాంట్రాక్ట్ పద్ధతిపై టీచర్లు పనిచేస్తున్నారని వీరంతా 2008 తర్వాత ప్రభుత్వ నోటిఫికేషన్ ద్వారా వీటిని భర్తీ చేశారు. అయితే వీరికి బీఈడీ తోపాటు అన్ని అర్హతలు ఉన్న వారినే ప్రభుత్వ నోటిఫికేషన్ తో నియామక రిజర్వేషన్ ప్రకారం ఈ పోస్టులు భర్తీ జరిగాయని ,యాక్ట్ 30 -2023 ప్రకారం వీరిని క్రమబద్ధీకరించే అవకాశాలు ఏమైనా ఉన్నాయా అని ప్రభుత్వం ద్వారా సంబంధిత రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయ స్వామిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. అదేవిధంగా ఈ పాఠశాలల్లో సుమారు 200 మంది పార్ట్ టైం టీచర్స్ పనిచేస్తున్నారని మీరు అన్ని అర్హతలు కలిగిన వారినే ఈ పోస్టుల్లో నియమించారని వీరికి మినిమం టైం స్కేల్ ఇచ్చే అవకాశం ఏమైనా ఉందా అని ప్రభుత్వాన్ని కోరారు. మిగతా రెగ్యులర్ ఉద్యోగులతో పాటు అన్ని విధులను నిర్వర్తిస్తూ సమాన విధుల భారాన్ని మోస్తున్నారని, వీరికి ప్రభుత్వం ద్వారా మినిమం టైం స్కేల్ అమలు చేసే అవకాశం ఏమైనా ఉందా అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా సంబంధిత మంత్రిని కోరారు.పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామిసమాధానం ఇస్తూ, ఈ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్స్ కు 010 పద్దు ద్వారా వేతనాలు ఇచ్చే అంశాన్ని ఆర్థిక శాఖ ఆమోదానికి పంపితే అక్కడ తిరస్కరణకు గురైందన్నారు. ఈ అంశంపై మరోసారి ప్రభుత్వం పరిశీలన చేస్తామన్నారు .కాంట్రాక్టు టీచర్ పోస్టులను క్రమబద్ధీకరణ విషయంలో ప్రభుత్వ పాలసీ మేరకు నిర్ణయం తీసుకోవాల్సి ఉందని మంత్రి వెల్లడించారు. అయితే మరి కొన్ని పోస్టులను ఈ డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా సంబంధిత పోస్టులను భర్తీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి సమాధానం ఇచ్చారు.

## కేజే పురం ప్రభుత్వ ఆసుపత్రినీ ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీపీ వెంకట రాజారాం



**మాడుగుల మార్చి 18 నవభూమి** :మాడుగుల : మండలం లోని కేజే పురం ప్రభుత్వ ఆసుపత్రి నీ ఎంపీపీ , ఆసుపత్రి కమిటీ చైర్మన్ వెంకట రాజారాం మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు.ఈ క్రమం లోనే వైద్యాధికారి లీలా ప్రసాద్ మీటింగ్ హాల్ లేదని చెప్పగా వెంటనే స్పందించి ఆయన నిధుల నుంచి 2 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ప్రత్యేక ఆధార్ శిబిరాలు



**మామిడి కుదురు. మార్చి18. నవభూమి.** :మామిడికుదురు మండలంలో బుధవారం నుంచి ఆధార్ ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశామని ఎంపీడీవో వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఈనెల 28వ తేదీ వరకు ఈ శిబిరాలు జరుగుతాయి అన్నారు బుధ గురువారాలో మొగలకుదురు . పాసర్ల పూడి లంక. 21 22 తేదీల్లో నగరం వన్. . లూటు కుర్రు గ్రామాల్లో 25 26 తేదీల్లో మామిడికుదురు వన్. ఈ దరాడ. 27 28 తేదీల్లో పాచర్లపూడి వన్. 27వ తేదీ ఆదుర్రు గ్రామంలో. 28వ తేదీ కొమరాడ లో. ఈ ఆధార్ శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అపరిశుభ్రంగా ఆరోగ్య కేంద్రంలో పారిశుధ్యం





**ఆత్మకూరు నవభూమి** :అనంతసాగరం మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మరుగుదొడ్లు అపరిశుభ్రత తో దుర్గంధం వెదజల్లుతున్నాయి. ఇక్కడ సక్రమంగా మరుగుదొడ్ల పరిశుభ్రత నిర్వహించడం లేదని రోగులు ఆరోపిస్తున్నారు. వైద్యశాలకు వచ్చిన రోగులు అత్యవసర పరిస్థితి ఏర్పడితే ఈ మరుగుదొడ్లను ఉపయోగించలేక చెట్ల వెంబడి పరుగులు తీయాల్సి వస్తుంది. పారిశుద్ధ్య పనుల కోసం ప్రభుత్వం నిధులు హెచ్చిస్తున్న సంబంధిత వైద్యులు మాత్రం మరుగుదొడ్లు శుభ్రంగా వుంచడం లేదని రోగులు ఆరోపిస్తున్నారు. మరుగుదొడ్ల శుభ్రత గురించి విలేకరులు వైద్యాధికారి దృష్టికి తీసుకు వెళ్ళగా శుభ్రంగా లేవని తన దృష్టికి ఎవరు తీసుకురాలేదని వైద్యాధికారి చెప్పడం విస్మయం కలిగిస్తుంది. అదేవిధంగా వైద్యశాలలో ఉన్న పాత కుర్చీలు టేబుల్లు ఫ్రిజ్లు, పీ హెచ్ సి ఆవరణలో ఆరుబయట పడవేయడం, పట్టించుకోకపోవడం వల్ల చెదులు పట్టి పనికిరాకుండా పోతున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. వైద్యాధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం విడనాడి రోగులకు ఇబ్బంది లేకుండా పారిశుధ్య పనులు చేయించాలని చెదలు పట్టిన మెటీరియల్ తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. పారిశుధ్యం పనులు చేయిస్తానని వైద్యాధికారి తెలిపారు.

## మాజీ సైనికుడు శివారెడ్డి గృహ ప్రవేశ మహోత్సవం

**బాపట్ల - నవభూమి** : మండలంలోని దిండుపాలెం పంచాయతీలోని శ్రీరామ్ నగర్ చెందిన మాజీ సైనికులు దోమా శివా రెడ్డి నూతన గృహ ప్రవేశ మహోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషరెడ్డి,ఉమ్మడి గుంటూరు జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరిరావు,ముఖ్య సలహాదారులు తోట దుర్గారావు,సీనియర్ మాజీ సైనికులు రుక్మదరరావు,మునిపల్లె శ్రీనివాసరావు,కరి సుబ్బారావు,కొకి ధర్మారెడ్డి,వూరి బండి సాంబశివరావు,సుబ్బారెడ్డి,శివ కేశవరెడ్డి,సింఘా రెడ్డి,షేక్ బాజి తదితరులు పాల్గొన్నారు.



# 'నేతన్న'ల కుటుంబాల్లో వెలుగు

**తిరుపతి-నవభూమి :**ఉమ్మడి చిత్తూరుజిల్లాలో మదనపల్లె, నగరి, పుత్తూరు ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో మరమగ్గాలు నడుస్తున్నాయి. వెంకటగిరి, నారాయణవనం, మదనపల్లె ప్రాంతాల్లో చేనేత మగ్గాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. మదనపల్లె పట్టణంలో సుమారు 4వేల వరకు మరమగ్గాలు నిర్వహిస్తున్నారు. అలాగే నగరిలో 5వేలు, పుత్తూరులో 2వేలు చొప్పున ఉన్నాయి. ఈ 11వేల మరమగ్గాలకు సంబంధించి ఎక్కువ మంది యజమానులకు ఉచిత విద్యుత్తు రూపంలో ఆర్థిక ప్రయోజనం చేకూరనుంది. అదే విధంగా మదనపల్లెలో 5వేలు, వెంకటగిరిలో 2వేలు, నారాయణవనంలో 1200 చొప్పున ఉమ్మడి చిత్తూరుజిల్లాలో ఎనిమిది వేలకు పైగా చేనేత మగ్గాలు పనిచేస్తున్నాయి. ఈ చేనేత కార్మికుల ఇళ్లకు నెలకు 200 యూనిట్లు వరకు విద్యుత్తు ఉచితంగా సరఫరా చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించడం ఆ కుటుంబాలకు ఆర్థికంగా ఊరట కలిగించనుంది. గత ఎన్నికల్లో చేనేత వర్గాలకు కూటమి పార్టీలు ఇచ్చిన హామీలో భాగంగా ప్రభుత్వం తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. ఆర్థికంగా ప్రయోజనం కలిగించే ఈ నిర్ణయం పట్ల జిల్లాలోని చేనేత కార్మికుల కుటుంబాలు, మరమగ్గాల యజమానులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయం చేనేత రంగం కోలుకునేందుకు ఎంతగానో ఉపకరిస్తుందని ఆ వర్గాలు సంబరపడుతున్నాయి.



# ఈ జ్ఞాపకాన్ని ఎప్పటికీ మర్చిపోలేను

### ఇంత మంది గొప్ప వ్యక్తుల మధ్య ఫోటో దిగడం గర్వంగా ఉంది

### అసెంబ్లీ ప్రాంగణంలో ఫోటో షూట్‌పై ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందన



**అనంతపురం మార్చి 18 నవభూమి :**తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన తనకు మంగళవారం అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సన్నివేశం ఒక ప్రత్యేక అనుభూతినిచ్చిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పాటు శాసనమండలి, శాసనసభ స్పీకర్లతో కలిసి ఎమ్మెల్యేలు ఫోటోలు జరిగింది. ఈ ఫోటో తన రాజకీయ జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. 15 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు, సినిమాల్లోనే కాకుండా రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువ నాయకుడిగా కోట్లాదిమంది అభిమానం చొరగన్న మంత్రి నారా లోకేష్ తో పాటు ఇంకా ఎంతో మంది సీనియర్లు, దిగ్గజాల మధ్య నేను ఎమ్మెల్యేగా ఉండటం గర్వంగా ఉందన్నారు. మరీ ముఖ్యంగా ఎన్డీఏ కూటమి చరిత్రలో నిలిచిపోయే విధంగా 164 మంది ఎమ్మెల్యేలు గెలవడం అందులో నేను కూడా ఉండటం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# వైసిపి మండల ఉపాధ్యక్షుల నియామకం

### వైసీపీ మండల ఉపాధ్యక్షులుగా కోటేశ్వరరావు,రాఘవ రెడ్డి





**ఎమ్మిగనూరు,మార్చి18 (నవభూమి):**వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల నూతన ఉపాధ్యక్షులు గా మాచాపురం గ్రామానికి చెందిన కోటేశ్వరరావు,ముగతి రాఘవరెడ్డి లను వైసీపీ పార్టీ కేంద్ర కార్యాలయం మంగళవారం అధికారకంగా యమకం ప్రకటించింది. ఈ సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి,ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక కి,బుట్టా శివ నీలకంఠ,బుట్టా ప్రతుల్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నియామకంలో నాకు అండగా నిలిచిన నందవరం మండలనాయకులకు,మండలంలోని ఆయా గ్రామాల నాయకులకు,కార్యకర్తలకు,ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలుతెలియజేస్తున్నామని అన్నారు. మీ అందరి ఆశీస్సులు,సహాయ సహకారాలతో మా పై ఉంచిన నమ్మకాన్ని నెరవేర్చడానికి పాటుపడతామని తెలిపారు. పార్టీ బలోపేతానికి మా శక్తిమేరకు కృషి చేస్తూ,పార్టీ పెద్దల సూచనలు పాటిస్తూ ముందుకు సాగుతామని అన్నారు. మండలంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత బలపరచేందుకు అహర్నిశలు శ్రమిస్తూ బుట్టా రేణుక విజయం కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

# జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చీరల పంపిణీ





**దెందులూరు. మార్చి 18 నవభూమి :**దెందులూరు నియోజకవర్గం, కొండలరావుపాలెం గ్రామంలో ఆ గ్రామ జనసేన నాయకులు మహిళలకు చీరల పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు, ఈ కార్యక్రమానికి లిముఖ్య అతిథిగా దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకురాలు కొఠారు లక్ష్మీ పాల్గొని జనసేన నాయకులతో, వీరమహిళలతో,జనసైనికులతో కలిసి మహిళలకు చీరల పంపిణీ చేశారు. అన్ని రకాల ప్రజల అభివృద్ధి సంక్షేమం తమ జనసేన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని దెందులూరు నియోజకవర్గం జనసేన ముఖ్య మహిళా నాయకురాలు కొఠారు లక్ష్మి అన్నారు.

### అసెంబ్లీలో ఫోటో సేషన్ నా జీవితంలో

# ఓ మైలు రాయిగా నిలిచిపోతుంది

◆ పుట్టపర్తి నియోజవర్గ అభివృద్ధే నా ప్రధాన అజెండాగా అసెంబ్లీలో నా గళం వినిపించా: ఎమ్మెల్యే పల్లె సింధూర

**అనంతపురం మార్చి 18 నవభూమి :**అసెంబ్లీ ఆవరణంలో బడ్జెట్ సమావేశాల ముగింపు సందర్భంగా దిగిన ఫోటో శాసనసభ్యులందరికీ తమ జీవితంలో ఎప్పటికీ మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంగళవారం శాసన సభ్యులతో నిర్వహించిన ఫోటో సేషన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, శాసనమండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలసి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఫోటో సేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ఈ శాసనసభ సభ్యుల్లో తాను కూడా ఉండటం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. చిన్న వయసులోనే పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు నాకు అత్యంత పెద్ద బాధ్యత అప్పగించారు. మామ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీస్సులతో పల్లె కుటుంబంపై మరో సారి అత్యంత నమ్మకం ఉంచి పుట్టపర్తి నియోజవర్గ ప్రజలు నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపినందుకు వారికి పల్లె కుటుంబం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని తెలిపారు . ముఖ్యంగా ఈ బడ్జెట్ సమావేశాలు నాకు ఎంతో మంచి అనుభవాన్ని ఇచ్చాయి. ఎంతో మంచి వాతావరణంలో ఈ సమావేశాలు నిర్వహించిన అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు.అంతే కాకుండా నియోజకవర్గ ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేలా మాలాంటి తొలి ఎమ్మెల్యేలకు ఇది ఒక మంచి పరిష్కార వేదిక అన్నారు. శాసనసభ సమావేశాలు ప్రశాంతంగా జరిగాయి అంటే ముందుగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు తోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నాయకత్వంలో కూటమి మంత్రులు , ఎమ్మెల్యేలు ఎంతో చిత్తశుద్ధితో



ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేలా వీరందరి కృషితో సాధ్యమైందని అందుకు ప్రతి ఒక్కరికి నా నియోజకవర్గ ప్రజల తరఫున ,నా తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అసెంబ్లీ తొలిరోజు వైసిపిశాసనసభ్యులు వ్యవహరించిన తీరు మినహా ఈ సమావేశాలు ఎంతో ప్రశాంతంగా సాగాయి. మరి ముఖ్యంగా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల అనేక సమస్యలను ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించే అవకాశం నాకు దక్కినందుకు నా నియోజకవర్గ ప్రజలకు శిరస్సు వంచి వందనాలు తెలుపుకుంటున్నాను. మా నియోజకవర్గ సమస్యలు మాట్లాడేందుకు నాకు అవకాశం రావడం ఎంతో సంతోషంగా ఉందని, నాకు ఈ వేదిక ద్వారా నా నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా అసెంబ్లిలో మంచి అవకాశం ఇచ్చిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు కి, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం లో శాసనసభ్యులకు ప్రభుత్వం నిర్వహించిన క్రీడా పోటీల్లో భాగంగా టగ్ ఆఫ్ వార్ క్రీడల్లో పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు వారి ఎమ్మెల్యేల బృందం విజయం సాధించారు.

# ఫిషరీస్ జెడి ఆదేశాలు బేఖాతర్

◆ సోమశిల ప్రాజెక్టులో కొనసాగుతున్న అలవి వలల వేట ◆ లబోదిబో మంటున్న సన్న చిన్న మత్స్య కారులు
◆ పూర్తిస్థాయి ఇన్స్పెక్టర్ను నియమించండి ◆ ఐదేళ్లుగా ఇన్చార్జి పాలనలో సోమశిల ఇన్స్పెక్టర్ కార్యాలయం

**ఆత్మకూరు, నవభూమి :**మత్స్య శాఖ అధికారుల ఆదేశాలు బేఖాతరు చేస్తూ, వాళ్ల కళ్ళు కప్పి సోమశిల ప్రాజెక్టు లోతట్టు ప్రాంతాల్లో కొందరు మత్స్యకారులు యధావిధిగా అలవి వలలు వేస్తూ మత్స్య సంపదను దోచుకుంటున్నారని సోమశిల గ్రామం లోని వందలాదిమంది మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. దాంతో సాంప్రదాయ వలలు వేసి చేపలు పట్టుకుంటున్న మత్స్యకారులు జీవనోపాధి కోల్పోతూ ఉన్నామని లబోదిబోమంటున్నారు. వివరాల్లోకెళితే నెల్లూరు జిల్లా వరప్రసాద్ని అయిన సోమశిల ప్రాజెక్టు జలాశయంలో ప్రభుత్వం అలవి వలల వేట నిషేధించిన విషయం తెలిసిందే. చిన్నచిన్న వలలు వేసి చాపలు పట్టుకొని మత్య కారులు ఎక్కువ మంది జీవించాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. అయితే అందుకు విరుద్ధంగా కొంతమంది ఇతర జిల్లాల నుంచి సోమశిల కు వచ్చి అలివివలలు వేస్తూ ప్రతిరోజు టన్నుల కొలది చేపలను పట్టి లక్షల రూపాయలు దోచుకుంటున్నారని స్థానిక మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. మత్స్యకారుల ఫిర్యాదు మేరకు ఇటీవల మత్స్యశాఖ జేడీ నాగేశ్వరరావు ప్రాజెక్టు వద్దకు వచ్చి జలాశయం లోతట్టు పరిశీలిం చారు.అలవి వలలు వేస్తూ చేపలు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించిన వెళ్లిన విషయం విధితమే. అయితే వారం తిరక్క ముందే మళ్లీ జలాశయంలో అలవి వలలు వేస్తున్నారన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పోలీస్ అధికారులు మత్స్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ చేపల వేట కొనసాగిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి ఈ ప్రాంత మత్స్యకారుల జీవనోపాధికి గండిపడకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు. అసలు మత్స్యశాఖ అధికారులకు, పోలీసులకు తెలియకుండా అలవి వలలు అక్రమ మత్స్యకారులు వేయగలరా ! చేపలు పట్టగలరా అని కొందరు పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు .జిల్లా కలెక్టర్ స్పందించి అధికారులను అప్రమత్తం చేయాలని అలవి వలలు వేస్తున్న మత్స్యకారులు పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మత్స్య శాఖ



కార్యాలయంలో ఖాళీగా ఇన్స్పెక్టర్ పోస్ట్ సోమశిల ప్రాజెక్టు వద్ద మత్స్య శాఖ ఇన్స్పెక్టర్ పోస్ట్ ఐదు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నా అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోలేదని అందువల్ల అక్రమ చేపల వేటకారులు యదేచ్ఛగా అలవి వలలు వేట కొనసాగిస్తున్నారని, ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని స్థానిక మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు వద్ద ఇన్చార్జి ఐదేళ్లుగా మత్స్యశాఖ కావలి ఏడి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారని ఎప్పుడో ఒకసారి వచ్చి వెళుతుంటారని, కార్యాలయం ఎప్పుడూ మూత వేసి ఉంటుందని స్థానిక మత్స్యకారులు తెలుపుతున్నారు. అందువల్ల ప్రాజెక్టు వద్ద అలవి వల్లలు వేస్తున్న మత్స్యకారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అక్రమంగా ప్రాజెక్టులో చేపలు పడుతూ నిబంధనలు ఉల్లం గి స్తున్న వారిపై అధికారులకు ఫిర్యాదు చేస్తే ఫిర్యాదు చేసిన వారిని అధికారులు వేధిస్తున్నారని, మత్స్యకారుల కార్డులు సైతం ఇవ్వడం లేదని వా పోతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి అలవి వలలు వేస్తూ అక్రమంగా చేపలు పడుతున్న మత్స్యకారులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వందలాదిమంది మత్స్యకారులు కు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# మాతృ,శిశు మరణాలు అరికట్టాలి

### డిఎంహెచ్ఓ డాక్టర్ ఈ బి దేవి




**అనంతపురం మార్చి 18 నవభూమి :**జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ .బి దేవి అధ్యక్షతన ఫిబ్రవరి మాసంలో జిల్లాలో జరిగిన మాతృమరణాలు శిశు మరణాలు జరగడానికి గల కారణాలను ఆ ప్రాంత డాక్టర్స్ మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సమీక్షా సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ మాతృమరణాలు శిశు మరణాలు నివారించాలని , ముఖ్యంగా శిశు మరణం కానీ మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనాయి , మరణానికి గల కారణాలు తెలుసుకొని. మరో సారి అలాంటికారణం తో మరణం జరగకుండా డాక్టర్స్ , సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు . అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు ,ఐ సి డి యస్. ప్రాజెక్టు వారు,గర్భిణీ స్త్రీ లకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి రక్త హీనతతో బాధ పడకుండా చూడాలని ఆదేసించారు ,ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారలు లోపు రిజిస్ట్రార్ చేసుకొని. ,ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు,ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని. ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. .రక్త హీనత వున్నా ,గుండె సంబంధిత సమస్యలు వున్నా ,తక్కువ ఎత్తు ,,తల్లి గర్భం లో ఉమ్మనీరు తక్కవ వున్నా ,బిడ్డ పెరుగుదల లేకపోయిన , హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు .ఆశాదే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్.వైద్య సిబ్బందికి. గర్భిణీ స్త్రీలకు ,, తల్లి మరియు బిడ్డ కు సంబందించిన ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని ఆదేశించారు . శిశు మరణాలవిషయంలో కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలన్న ఏ శిశు వు ఐన నెలలు నిండక పుట్టిన , లేదా తక్కువ బరువుతో పుట్టిన ,శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది పడుతున్న , యన్ ఆర్ సి లో చేర్పించి పిల్లల ఆరోగ్యం కాపాడాలన్నారు , మాల్ న్యూట్రిషన్ వల్ల ఏ శిశువు మరణించ కూడదన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు. బుడ్డి పాలు తాగించడం మంచిది కాదన్నారు ఈ సమావేశంలో డి సి హెచ్ ఎస్ డా పాల్ రవికుమార్ ,జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా యుగంధర్ ,డా పార్వతి ,డా శంకర్ నారాయణ ,యం .పి హెచ్ ఈ ఓ లక్ష్మన్న ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వైవి సుబ్బారెడ్డిని పరామర్శించిన జగన్, విజయమ్మ







**మేదరమెట్ల, మార్చి 18 (నవభూమి)** :మాజీ రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో మంగళవారం వారి స్వగ్రామమైన మేదరమెట్ల గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తో పాటు ఆయన తల్లి విజయమ్మ పాల్గొని పిచ్చమ్మ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగన్ కు వై వి సుబ్బారెడ్డి స్వయాన బాబాయ్ కావడంతో జగన్ కొద్ది సేపు అక్కడే ఉండి బంధువులను పరామర్శించారు. జగన్‌తో పాటు విజయమ్మ కూడా వారితో కూర్చొని అందరితో మాట్లాడారు. అలాగే పార్టీలకు అతీతంగా గ్రామస్తులతో పాటు రాష్ట్రం నలుమూలల నుంచి పలువురు రాజకీయ నాయకులు, వైయస్సార్ సిపి శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చి పిచ్చమ్మ భౌతికకాయానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. పిచ్చమ్మ పార్థివ దేహానికి ఆమె చిన్న కుమారుడైన వైవి హనుమారెడ్డి దహన సంస్కార కార్యక్రమాలను ఎంపీ కి చెంది వ్యవసాయ భూమిలో నిర్వహించినారు. ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, వైవి భద్రారెడ్డి, మరియు కుటుంబ సభ్యులు అంతిమ యాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. నలుమూలల నుంచి వైసిపి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు జగన్ ను కలిశారు. ఈ సందర్భంగా జగన్ను చూసేందుకు వచ్చిన ఆయన అభిమానులు ఒక దశలో బారికేట్లు దూకి జగన్ వద్దకు దూసుకు వెళ్లారు. సీఎం సీఎం అంటూ నినాదాలు చేశారు. అక్కడి నుంచి నేరుగా సుబ్బారెడ్డి ఇంటి వద్దకు చేరుకొని జగన్ కాన్వాయ్ ను కొద్దిగా సేపు ఆపారు. కార్యక్రమం అనంతరం తిరిగి జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి తిరిగి వెళ్లారు.

# బహుజన సమాజ్ పార్టీ జెండా ఆవిష్కరణ



**బాపట్ల - నవభూమి :** బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నియోజవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గుదే రాజారావు అధ్యక్షతన పట్టణంలోని ఎన్జీవో కార్యాలయం దగ్గర పాత బస్టాండ్‌లో బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు జెండా దిమ్మె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వ ఎరరావు మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందు తీసుకెళ్ళే పార్టీ బహుజన సమాజ్ పార్టీ అన్నారు. రాజ్యాంగాన్ని మేనిఫెస్టోగా పెట్టి బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించి రాజ్యాంగం అమలైతే ప్రతి ఒక్కరికి ఆర్థిక సామాజిక ఫలాలు అందుతాయని మాన్యశ్రీ కాన్షిరామ్ పార్టీ స్థాపించి రాజ్యాధికారం రుచి చూపించిన ఏకైక వ్యక్తి మాన్యశ్రీ కాన్షిరామ్ అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడిచి రాజ్యాధికారం కైవసం చేసుకుని ఈ దేశాన్ని పరిపాలించే లక్ష్యముగా ముందుకు వెళ్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు పాలపర్తి సంతమ్మ,మిండాల ర%ఖు%ష్సీ,నల్లమోతు శామ్యూల్ జాన్సన్,కోపూరి రాజారావు,వేపూరి జోసెఫ్,చింత ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# అనధికార మోటార్ కనెక్షన్లు తొలగింపు

**మాడుగుల మార్చి 18 నవభూమి :**మాడుగుల : పంచాయితీ కుళాయిలు ద్వారా వచ్చే నీటి కోసం గృహాలలో అనధికార మోటార్ కనెక్షన్లు ఏర్పాటు చేయవద్దని ఎంపిడిఓ కె.అప్పారావు సూచించారు. అనధికార మోటార్ కనెక్షన్లు ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మంగళవారం పోతనపూడి అగ్రహారం గ్రామ పంచాయితీ లో ఆర్ డబ్ల్యూస్ ఏఈతో కలిసి అనధికార మోటార్ కనెక్షన్ల ను తొలగించారు. అలాగే మండలం లోని ఎక్కడైనాఇలాంటి పరిస్థితి ఏర్పడితే తమ దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. భవిష్యత్ లో ఇలాంటి అనధికార మోటార్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు.



# అలిపిరిలో సాధువుల ఆందోళన



**తిరుపతి-నవభూమి** తిరుపతి నగరం అలిపిరి సమీపంలో ఒబెరాయ్ గ్రూప్‌కు చెందిన 7స్టార్ హోటల్ నిర్మాణాన్ని వ్యతిరేకంగా సాధువులు సోమవారం ఆందోళనకు దిగారు. హోటల్‌కు ఇచ్చిన భూ కేటాయింపులు రద్దుచేయాలని, నిర్మాణాలను కూల్చివేయాలని డిమాండు చేశారు. అలిపిరిలో దీక్ష ప్రారంభించిన వీరు పాదయాత్రగా తిరుమలకు బయలుదేరుతుండగా పోలీసులు అడ్డుకున్నారు. అలిపిరిలోని యాత్రికుల విశ్రాంత భవనం పక్కన కూర్చోబెట్టారు. ఎక్కువ సంఖ్యలో కాలినడకన వెళ్లడం వల్ల సాధారణ భక్తులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందని పోలీసులు నచ్చజెప్పారు. ఇంతలో వీరికి మద్దతుగా బీసీవై పార్టీ నేత రామచంద్ర యాదవ్ తన అనుచరగణంతో అలిపిరి చేరుకున్నారు. వారితో కలసి నినాదాలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుమల పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. నెయ్యి కల్తీపై ఎవరికి తోచింది వారు చెబుతున్నారని, కల్తీ జరిగిందా? లేదా? అనేదానిపై ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో గోశాలలు ఏర్పాటుచేసి, వాటినుంచి వచ్చే పాలు, నెయ్యిని మాత్రమే శ్రీవారికి వినియోగించాలని తాను కోరానన్నారు.గోవులతోపాటు 25 ఎకరాల మామిడితోటను గోశాలకు ఉచితంగా ఇస్తానని చెప్పినా వినిపించుకోలేదన్నారు. అలిపిరి వద్ద భూములు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టి, ధార్మిక విరుద్ధమైన కార్యక్రమాలు మొదలుపెట్టారో, వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తిరుమల పవిత్రత కోసం సాధువులతో కలిసి పాదయాత్రగా కొండకు వెళుతున్నట్టు చెప్పారు.

## ప్రకృతి విపత్తుల సమయంలో విద్యుత్ ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివి

### సభలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అమరావతి, మార్చి 18 (నవభూమి)** ప్రకృతి విపత్తులు, ఆపత్కాల సమయాల్లో విద్యుత్ శాఖ ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. సచివాలయంలో ఏపీ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ, క్యాలెండర్ ను మాజీ విద్యుత్ శాఖ మంత్రి కిమిడి కళా వెంకట్రావుతో కలిపి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం ఆవిష్కరించారు. వైసీపీ ప్రభుత్వ అనాలోచిత చర్యలతో, సంస్థాగతంగా విద్యుత్ శాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఏపీ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పోలాకి శ్రీనివాసరావు ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సానుకూలంగా స్పందించారు. ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. విజయవాడ బుడమేరు వరదలు, తుఫానుల సమయంలో ప్రాణాలకు తెగించి విధి నిర్వహణలో పాల్గొన్న విద్యుత్ ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివని మంత్రి గొట్టిపాటి ప్రశంసించారు. వైసీపీ ప్రభుత్వ తప్పిదాలతో నిర్వీర్యమైన విద్యుత్ వ్యవస్థను ఉద్యోగుల సహాయంతోనే మరలా గాడిలో పెడుతున్నామని ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు తమ హక్కులను కూడా కోల్పోయారని, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తమ సమస్యలు పరిష్కారం అవుతాయనన్న నమ్మకం ఏర్పడిందని సంఘం నేతలు తెలిపారు. కార్యక్రమంలో బీసీ నేత కేశన శంకరరావు, ఉపాధ్యక్షులు జీ.రాము, సెక్రెటరీ ఫైనాన్స్ ఎస్. వెంకటేశ్వర్లుతో పాటు ఉమ్మడి 13 జిల్లాలకు చెందిన సంఘం నేతలు పాల్గొన్నారు.

## రైతులు పురుగు మందులు పిచికారి సమయంలో వస్త్రాలను ధరించాలి



**బాపట్ల-నవభూమి :** రైతులు పురుగు మందులు పిచికారి చేయునప్పుడు వస్త్రాలను ధరించాలని లేకుంటే ఆ మందులు విష ప్రభావం వలన తీవ్రమైన అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి తెలిపారు.బాపట్ల వ్యవసాయ కళాశాలలోని కీటక శాస్త్ర విభాగంలో మార్చి 18న మంగళవారం రైతులకు పురుగుల మందుల వినియోగంలో తీసుకోవలసిన జాగ్రత్తల మీద శిక్షణ కార్యక్రమం నిర్వహించారు .కళాశాలలోని కీటక శాస్త్ర విభాగంలో జరిగిన పురుగుమందుల వినియోగ పద్ధతులు వాటి సురక్షిత వాడకంపై నిర్వహించబడిన శిక్షణ శిబిరంలో ఆమె రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ పురుగు మందులను క్రమ పద్ధతిలో వినియోగిస్తే రైతు కుటుంబానికి భద్రత ఉంటుందన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో రైతులకు వ్యక్తిగత రక్షణ వస్త్రాలను ఒక కిట్టుగా రూపొందించి అందజేయడం జరిగిందన్నారు.పంట పొలాల్లో పురుగు మందులను వెదజల్లేటప్పుడు ఈ వస్త్రాలను ప్రతి రైతు తప్పనిసరిగా ధరించి ఆ విష ప్రభావం నుంచి తమను తాము కాపాడుకోవాలని కోరారు.విశ్లేషణ శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ పి.ప్రసన్న కుమారి అవగాహన కల్పించారు.శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సహాయక ప్రొఫెసర్ డాక్టర్ షేక్ అబ్దుల్ సలాం ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ముఖ్య ఉద్దేశాన్ని తెలిపారు. సహాయక ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్ కుమార్ పురుగు మందుల వాడకంపై రైతులకు అవగాహనా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్రిపూడి, ఇటికంపాడు గ్రామానికి చెందిన 35 మంది రైతులు పాల్గొని శిక్షణ పొందారు. ఈ కార్యక్రమ భాగంలో ఎస్సీ, ఎస్టీ నిధుల వినియోగ సమన్వయకర్త డాక్టర్ కె.సుశీల తదుపరి వ్యాధి శాస్త్ర విభాగం ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలు

**బాపట్ల -నవభూమి** :బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని వార్డుల నందు ఈరోజు ఉదయం నుండి మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి పర్యటించారు. పారిశుద్ధ్యం మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలను గురించి శానిటరీ ఇన్స్పెక్టర్లతో చర్చించారు. వార్డుల నందు డ్రైనేజీల పూడికతీత పనులకు ప్రత్యేకంగా నియమించిన సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు. రైలుపేట,దైతావారి వీధి, పిల్లలమర్రి వారి వీధి నందు డ్రైనేజీ పూడిక తీత పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. రాజీవ్ గాంధీ కాలనీ నందు వీధి కుక్కల సంతానోత్పత్తి నియంత్రణ చికిత్సలయమును పరిశీలించారు. వీధి కుక్కల స్టెరిలైజేషన్ కు సంబంధించి స్నే యానిమల్ వెల్ఫేర్ సొసైటీ వారికి కొన్ని సూచనలు చేసారు. అనంతరం జమ్ములపాలెం రోడ్ లోని మునిసిపల్ డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన ఆయన బయోమైనింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. వారి వెంట మునిసిపల్ ఇంజనీర్ కృష్ణా రెడ్డి గారు, శానిటరీ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసరావు , పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.



### సంక్షేమ పథకాల లక్ష్యాల కనుగుణంగా

# రుణాల కల్పన జరగాలి





**అమలాపురం. మార్చి18.( నవభూమి ప్రతినిధి) :**బ్యాంకు రుణంతో ముడిపడి ఉన్న సంక్షేమ పథకాల లక్ష్యాలకు అనుగుణంగా రుణాల కల్పన జరగాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ బ్యాంకర్లను కోరారు మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆయన అధ్యక్షతన నాలుగవ త్రైమాస్కానికి సంబంధించి సమీక్ష నిర్వహించారు. 2024- 25 సంవత్సరా నికి జిల్లా వార్షిక ప్రణాళిక అమలులో భాగంగా సాధించిన ప్రగతి లక్ష్య సాదన పురోగతిపై సమీ క్షించారు. ప్రాథమిక రంగ సెక్టార్ వ్యవసాయ రంగం ఆధారంగా ఉన్న కోనసీ మ జిల్లా ఆర్థిక ప్రగతికి ప్రజల సంక్షేమానికి బ్యాంకర్ల భాగ స్వా మ్యం ఎంతైనా అవస రమని తెలి పారు. కౌలు రైతులకు పంట రు ణాలను తప్పనిసరిగా అందించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు. 10 కోట్ల లోపు నిర్మాణ వ్య యంతో నిర్మించే వంతెనలకు బ్యాంకు రుణం అందిం చేందుకు యోచన చేయాలని ఆ యొక్క రుణాన్ని టోల్ రూపంలో వసూల్ చేసి తిరిగి చెల్లించడం జరుగు తుంద న్నారు. విదేశాలకు ఉద్యో గరీత్యా వెళ్లే వారికి అన్ని ప్రామాణిక అనుమ తులను ఇప్పించడం జరుగుతుందని విదేశాలకు వెళ్లే నిరుద్యోగ యువత కు ప్రాథమిక దశలో ఖర్చుల నిమిత్తం కనీసం 3,4,లక్షలు ఖర్చవుతుందని, ఈ యొక్క ఖర్చును రుణంగా ఇప్పించేందుకు బ్యాంకులు యోచన చేయాలని ఆయన సూచించారు. విదేశాల్లో స్థిరపడిన అనంతరం రుణాన్ని తిరిగి చెల్లించడం జరుగుతుందన్నారు ప్రాధా న్యత రంగాలకు ఎక్కువగా నిధులు కేటాయిస్తూ బ్యాంకుల వారీగా లక్ష్యాలు చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. ఆర్థిక ప్రగతే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు అమలు చేస్తున్న ప్రాయోజిత పదకాలను సఫలీ కృతం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమన్నారు. రుణ ప్రణాళిక కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకో నేందుకు కృషి చే యాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లను కోరారు. ఈ ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళిక కింద డిసెంబరు 20 24 నాటిక పురోగతిని చూస్తే వ్యవసాయ రంగానికి సంబం ధించి 94.53 % లక్ష్యాన్ని సాధించినట్లు ఎం ఎస్ ఎం ఈ నిర్దేశిత లక్ష్యసాధనలో 103. 91 శాతం సాధిం చినట్లు తెలిపారు . జిల్లాలో కొబ్బరి ముడిసరుకు ఆధారత పరిశ్రమ స్థాపనకై ఇతోధి కంగా రుణాలు వివిధ పథకాల ద్వారా కల్పించి కోనసీమ ప్రజానీకం జీవనో పాదులను మెరు గుపరిచే దిశగా అధికా రులు బ్యాంకర్లు పూర్తి సమన్వయం వహించా లన్నారు. అదేవిధంగా యూనిట్ల ఏర్పాటుకు ఏపీ ట్రాన్స్కో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశిం చారు రుణ లక్ష్యాలను చేరుకొనేందుకు బ్యాంకర్లు జిల్లా అధికారులు, సమ న్వయంతో వ్యవహరిం చాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు దిశగా ప్రోత్స హించడంలో భాగస్వా ములు కావాలని కోరారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం, స్టాండప్ ఇండియా, ప్రదానమంత్రి ముద్రా యోజన, పీఎం స్వానిధి, ఏపీ టిడ్కో పీఎంఏవై, రుణాల కల్పన ఆర్థిక అక్షరాస్యత పెంపుదల తదితరాలపైనా సమా వేశంలో సమీక్షించారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు.అర్హులైన వివిధ కార్పొరే షన్ల లబ్ధిదారులకు చేనేతలకు, మత్స్య కారులకు రుణాలు అందించి ఆర్థికంగా చేయూ తనివ్వాలని సూచించారు. అంతేకాకుండా ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలపై.. ప్రత్యేక దృష్టి సారించా లని జిల్లా కలెక్టర్ బ్యాంకు అధికారులకు సూచిం చారు. చివరిగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంధుల కొరకు బ్రెయిలీ లిపి తో రూ పొందించిన ఆర్థిక అక్షరాస్యత పుస్త కాన్ని ఆవిష్కరించా రు తొలుతగా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కేశవ వర్మ డిసిసి, డిఎ ల్ఆర్సి సమావేశం కు సంబంధిం చిన గత సమావేశపు యూనిట్స్ పై తీసుకున్న చర్యలను అజెండా, వివరాలను జిల్లా కలెక్టర్ కు వివరిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ మేనేజర్ నవీన్ లీడ్ బ్యాంక్ కన్వీనర్ సాయి మనోహర్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పి కేశవ వర్మ, డి ఆర్ డి ఏ పి డి శివశంకర ప్రసాద్ వ్యవసాయ అధికారి బోసు బాబు, ట్రాన్స్కో ఎస్సీ ఎస్ రాజబాబు, సిడ్బి కోఆర్డినేటర్ శ్రీనివాసరావు వివిధ బ్యాంకుల ప్రతినిధులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రాల విభజనపై

# అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి






**బాపట్ల - నవభూమి:** ఓటర్లు అధికంగా ఉన్న పోలింగ్ కేంద్రాల విభజనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. పోలింగ్ కేంద్రాల విభజనపై రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల అధికారులతో స్థానిక కలెక్టరేట్లో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 1,200లకు మించి ఓటర్లు ఉండరాదనే నిబంధనలను ఉల్లంఘించారాదని కలెక్టర్ చెప్పారు. 1,200 కు పైగా ఓటర్లు ఉంటే మరొక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల విభజన ప్రక్రియకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో 12,91,415 ఓటర్లు ఉన్నారన్నారు. అందులో 6,29,578 మంది పురుష ఓటర్లు ఉండగా, 6,61,756 మంది మహిళ ఓటర్లు ఉన్నారని, మిగిలిన 81 మంది ఇతర ఓటర్లు అన్నారని వివరించారు. జిల్లా వ్యాప్తంగా 1,510 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. 1,100 ఓటర్లు లోపు అన్న పోలింగ్ కేంద్రాలు 1,270 ఉన్నాయన్నారు. 1,101 ఓటర్లకు మించిన పోలింగ్ కేంద్రాలు జిల్లాలో 250 ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి ఓటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఒక వెయ్యికి మించి ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలన్నింటిని గుర్తించి విభజించడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. అలాగే రెండు కిలోమీటర్లకు మించి పోలింగ్ కేంద్రం ఓటర్లకు దూరంగా ఉండరాదన్నారు. వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ ఎన్నికల అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తించాల్సి ఉందన్నారు. రాజకీయ పార్టీల నాయకులతో ప్రతినెల నియోజకవర్గం, జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించాలన్నారు. ఓటర్ల నుంచి వచ్చిన దరఖాస్తులను అధికారులు తక్షణమే పరిశీలించి, వాటికి పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ఓటు హక్కు కొరకు జనవరి నుంచి ఇప్పటివరకు 2,399 దరఖాస్తులు రాగా, 382 పెండింగ్లో ఉన్నాయన్నారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. అధికారులు స్పృహతో పని చేయాలని హెచ్చరించారు. జిల్లాలో 319 మంది ఓటర్లు విదేశాల్లో ఉంటున్నారని చెప్పారు. 2,187 మంది విఐపి ఓటర్లు ఉండగా, దివ్యాంగ ఓటర్లు 14,551 మంది ఉన్నారని చెప్పారు. 4,532 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని వివరించారు. ప్రతి ఓటరుకు ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. ఆధార్ అనుసంధానంలో 1.92 లక్షల ఓట్లు పెండింగ్లో ఉన్నాయని చెప్పారు. తక్షణమే పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బి ఎల్ ఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, బిజెపి నాయకులు రామకృష్ణ, సిపిఎం నాయకులు గంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి రవికుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు బాలాజీ, బి.ఎస్.పి నాయకులు కోటేశ్వరరావు, టిడిపి నాయకులు షేక్ గౌస్ బాషా, వైసిపి నాయకులు ఐ మాల్యాద్రి, జనసేన నాయకులు శివ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అండగా శక్తి మొబైల్ యాప్





**బాపట్ల - నవభూమి :** మహిళలకు అండగా "శక్తి మొబైల్ యాప్" ఉంటుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన శక్తి బృందాలు మంగళవారం రైల్వే స్టేషన్ లు, బస్టాండ్ లు, ఇతర ముఖ్యమైన కూడళ్లను, ప్రదేశాలను సందర్శిస్తూ మహిళలకు "శక్తి మొబైల్ యాప్" యొక్క ప్రాముఖ్యత దాని ఆవశ్యకత గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళల మొబైల్ ఫోన్ లలో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే ఆపద సమయాల్లో రక్షణగా అండగా మీతో పోలీస్ ఉన్నట్లేనన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ను ప్రెస్ చేస్తే క్షణాల్లో పోలీసు బృందాలు వారు వున్న ప్రాంతానికి చేరుకొని, రక్షణగా ఉంటాయన్నారు. శక్తి మొబైల్ యాప్ లో అనేక సేవలు నిక్షిప్తమై ఉన్నాయన్నారు. దీని ద్వారా నైట్ షెల్టర్ల వివరాలను, ఫ్యామిలి కౌన్సిలింగు, సేఫ్ ట్రావెల్, సమీపంలోని పోలీసు స్టేషన్ ల ఫోను నంబర్లు, హెల్ప్ లైను నంబర్లు, వాట్సాప్ గవర్నెన్స్ సేవలను పొందవచ్చునన్నారు. మహిళలు ఒంటరిగా ప్రయాణించే సమయంలో యాప్ లోని సేఫ్ ట్రావెల్ ను ఆన్ చేసుకొంటే, వారు సురక్షితంగా గమ్య స్థానంకు చేరుకొనే వరకు వారి ప్రయాణంపై పోలీసు శాఖ నిఘా పెడుతుందన్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే తక్షణ రక్షణ కోసం యాప్ లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే పోలీస్ బృందాలు వారికి రక్షణగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. ప్రతీ మహిళ, విద్యార్థిని స్వచ్ఛందంగా తమ మొబైల్ ఫోన్ లలో తప్పనిసరిగా శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. శక్తి బృందాల ద్వారా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలను, బస్టాండులు, రైల్వే స్టేషన్లు, ముఖ్యమైన కూడళ్ళు, కళాశాలలు సందర్శించి, మహిళలకు, విద్యార్థినులకు శక్తి మొబైల్ యాప్ గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో మొత్తం 5 శక్తి బృందాలు ఉన్నాయన్నారు. ప్రతి బృందానికి ఎస్ఐ నాయకత్వం వహిస్తున్నారన్నారు. మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, యాప్ పనితీరు పట్ల మహిళల కు అవగాహ న కల్పిస్తాయని ఎస్పి తెలిపారు.



## మోద కొండమ్మ అమ్మ వారిని దర్శించుకున్న మాజీ ఐటి చైర్మన్ కొల్లి ప్రసాద్ రెడ్డి



**మాడుగుల మార్చి 18 నవభూమి :**మాడుగుల : మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ మోద కొండమ్మ అమ్మవారిని మాజీ ఐటి చైర్మన్ కొల్లి ప్రసాద్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ చేత ప్రసాద్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అలాగే భక్తులు కోరిక మేరకు అప్పాన నాయుడు , పోతిన జగదీష్ ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ , పడాల అప్పల నాయుడు , విశాఖ జిల్లా వాస్తవ్యులు సూరిబాబు , జాజీ మొగ్గల చిరంజీవి , సేనాపతి గణేష్ ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాల్లో వీరంగం సృష్టిస్తున్న మందు బాబులు





**మాడుగుల మార్చి 18 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక మోద కొండమ్మ అమ్మవారి ఆలయం వద్ద పొలం లో మందు బాబులు వీరంగం సృష్టిస్తున్నారు. రోజూ ఈ పొలం లో మందు బాబులు సంయుక్తంగా వచ్చి మందు తాగి వెళ్లిపోతున్నారు.చిన్నా , పెద్దా తేడా లేకుండా రావడం తాగి వెళ్ళడం ఇక్కడ ఆనవాయితీ. అలాగే తాగిన సీసా లను తాగిన అనంతరం చిదకొట్టడం , లేదా అక్కడ ఉన్న బావి లో పడేసి వెళ్లిపోతున్నారు.ఆ చిదిగిన సీసా లను , పశువులు తొక్కడం వలన సీసా పెంకులు కాలికి గుచ్చుకొని నొప్పితో విలవిలలాడు తున్నాయి.కావున పోలీస్ వారు స్పందించి మందు బాబుల పై తగిన చర్యలు తీసుకోవాలని పశువులు మేపిన రైతులు కోరారు.

## ఎస్సీ,ఎస్టీ కాలనీలో మురుగు సమస్యని పరిష్కరించాలి




**అద్దంకి, మార్చి 18 (నవభూమి)** అద్దంకి పట్టణంలో స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించి నిరసన తెలియజేయడం జరిగింది.ముఖ్యంగా పట్టణంలో ఏడవ వార్డు ఎస్సీ ఎస్టీ కాలనీలో మురుగు సమస్యని పరిష్కరించాలని అద్దంకి పట్టణానికి బైపాస్ రోడ్డు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని పట్టణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఈరోజు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

## ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ క్రీడా,సాంస్కృతిక కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల - నవభూమి :** విజయవాడ మున్సిపల్ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలకు మూడు రోజులు క్రీడా,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా క్రీడా పోటీలను శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు, ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు ప్రారంభించారు.ఈ ఆటల పోటీలలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొన్నారు.